ఇంటి వద్దకే మేడారం సమ్మక్క ప్రసాదం

- ఆర్టీసీ కార్గో ప్రత్యేక ఏర్పాట్లు

మాట్లాడుతున్న డీఎం విజయ మాధురి

కోరుట్ల, ఫిబ్రవరి 18: భక్తుల సౌకర్యార్థం మేడారం సమ్మక్కసారలమ్మ ప్రసాదంతో పాటు పసుపు, కుంకుమను నేరుగా భక్తుల ఇంటికి తెచ్చి ఇచ్చే సౌకర్యాన్ని టీఎస్ ఆర్టీసీ కార్గో సర్వీస్ అందిస్తున్నదని కోరుట్ల టీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ విజయమాధురి అన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, మేడారం జాతరకు వెళ్లలేని భక్తులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్టీసీ ప్రవేశపెట్టిన స్కానర్ ద్వారా లేదా నేరుగా గాని ప్రసాదం కోసం రూ.299 చెల్లించి బుక్ చేసుకోవచ్చన్నారు. కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, బస్టాండ్‌లోని కార్గో ఏజెంట్ ద్వారా గాని ప్రసాదం బుక్ చేసుకోవచ్చని డిపో మేనేజర్ తెలిపారు. వివరాలకు కోరుట్ల డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేశ్ 9154298572లో సంప్రదించాలని సూచించారు.

కోరిన కోర్కెలు తీర్చే బీర్‌పూర్ నర్సన్న

- నేటి నుంచి ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

బీర్‌పూర్ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయం

శ్రీలక్ష్మీ నరసింహ స్వామి

సారంగాపూర్, ఫిబ్రవరి18 : భక్తుల కోరిన కోర్కెలు తీర్చే బీర్‌పూర్ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి భక్తుల ఇలవేల్పుగా కొలువై ఉన్నాడు. జగిత్యాల జిల్లా కేంద్రం నుంచి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న బీర్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఫిబ్రవరి 19 నుంచి మార్చి 2వ తేదీ వరకు 12రోజుల పాటు జాతర బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించడానికి ఆలయ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. కొండపై నుంచి ప్రకృతి రమణీయ దృశ్యాలు భక్తులను మైమరిపింపజేస్తాయి. స్వామి వారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలకు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారు. బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించడానికి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారుల సమిష్టి కృషితో అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ కార్యనిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు.

గ్రామ దేవతలకు చలి బోనాలు

మెట్‌పల్లి పట్టణంలో గ్రామ దేవతలకు ఆదివారం మహిళలు చలి బోనాలను సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. నల్ల పోచమ్మ, బండమీద పోచమ్మలతో పాటు ఐదు చేతుల పోచమ్మకు మహిళలు నైవేద్యంతో అమ్మవారిని దర్శించుకొని, పిల్లా పాపలను చల్లంగా చూడు తల్లి అంటూ బోనాలను సమర్పించారు. -మారుతీనగర్, ఫిబ్రవరి 18

శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

రాయికల్, ఫిబ్రవరి 18 : రాయికల్ పట్టణంలో ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో శ్రీ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఇక్కడ ఎస్టీ మోర్చా మండలాధ్యక్షుడు, బంజారా సేవా సంఘ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ తిరుపతి, బాణావత్ వెంకటేశ్, ధర్మ జాగరణ సమితి కార్యకర్తలు తిరుకోవెల సురేందర్, రాజేశ్, కుంబోజి రవి, నారాయణ, కిశన్, రాజేశం, లక్ష్మీనర్సయ్య, వేల్పులస్వామి, జితేందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ 1997-98 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జిల్లా కేంద్రంలోని సంగీత్ బాంకెట్ హాల్‌లో నిర్వహించారు. పూర్వ విద్యార్థులు పాఠశాలతో తమకున్న మధురానుభూతులను గుర్తుచేసుకొని ఉల్లాసంగా గడిపారు. ఉపాధ్యాయులను సత్కరించారు. ఇక్కడ ఉపాధ్యాయులు ఎస్ లక్ష్మి, ఎం త్రిపుర, ఆర్ శోభారాణి, పీ విశ్వప్రసాద్, నరేందర్, ఏ ఆత్మచరణ్ రావు, నర్సయ్య, పీ కృష్ణ ప్రసాద్, మోతె ఉమాకాంత్, రాజేంద్రశర్మ, పూర్వ విద్యార్థులు ఉన్నారు. -జగిత్యాల ఫిబ్రవరి 18

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ పల్లపు లక్ష్మి, W/o. రెడ్డి, బొల్లం చెరువు, కొడిమ్యాల మండలం జగిత్యాల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం దీని యొక్క విస్తీర్ణం: 242.00 చ||గ||, దీని యొక్క సర్వేనెం. 822, కొడిమ్యాల గ్రామం మరియు మండలం, జగిత్యాల జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 18-02-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3-7-852/1. వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.

NT-319440-All

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.

NT-313892

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571 91827 77194

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

జగిత్యాల, ఫిబ్రవరి 18 : జగిత్యాల పట్టణంలో వాణినగర్ పద్మశాలి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ప్రజలు భారీగా తరలివచ్చారు. ఇందులో కరీంనగర్ రెనె దవాఖాన వైద్యులతో పాటు పలువురు వైద్యులు పరీక్షించి మందులను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షుడు కొక్కుల ప్రభాకర్ వైద్యులకు, హాజరైన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వాసం రఘుకుమార్, కోశాధికారి శ్రీహరి, ఉపాధ్యక్షుడు నరేందర్, అసం శ్రీనివాస్, సహాయ కార్యదర్శి రవీందర్, డైరెక్టర్లు శ్రీనివాస్, భాస్కర్, సురేశ్, రాజేందర్, రఘు, రవి, చంద్రయ్య, రవీందర్, నగేశ్, మహిళా డైరెక్టర్లు జయశ్రీ, సుధ, లత, సూర్యకళ, అనూరాధ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఆలయాల్లో జిల్లా న్యాయమూర్తి పూజలు

కోరుట్ల వేంకటేశ్వరాలయంలో జిల్లా జడ్జితో న్యాయవాదులు, అర్చకులు

కోరుట్ల, ఫిబ్రవరి 18: పట్టణంలోని అతి పురాతనమైన శ్రీవేంకటేశ్వరాలయం, అష్టలక్ష్మి ఆలయాల్లో ఆదివారం జిల్లా ఫస్ట్‌క్లాస్ అడిషనల్ జడ్జి నారాయణ దంపతులు పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆల య అర్చకులు న్యాయమూర్తి దంపతులకు స్వామి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఇక్కడ న్యాయవాదులు చింతకింది ప్రేమ్‌కుమార్, కొంపల్లి సురేశ్, సంగ విజయ్ సాయి, రాములు, కానిస్టేబుల్ సురేశ్, అర్చకులు లక్ష్మీనర్సింహచార్యులు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ నర్సయ్యలున్నారు.

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

కథలాపూర్, పిబ్రవరి 18 : కథలాపూర్ మండలం తాండ్యాల గ్రామంలో ఆదివారం అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం అయినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, కథలాపూర్ మండలం తాండ్ర్యాలకు చెందిన బద్దం గంగారెడ్డి ఇంటికి ప్రమాదవశాత్తు నిప్పంటుకుంది. గమనించిని స్థానికులు నీళ్లతో మంటలు అర్పివేసేందుకు ప్రయత్నించిన అదుపులోకి రాలేదు. ఫైరింజన్ వచ్చి మంటలను ఆర్పింది. ఇంటిలోని వస్తువులు, పైకప్పు పూర్తిగా కాలిపోయింది. సుమారు రూ.5 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలుపారు. బాధితున్ని ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆరు గ్యారెంటీల అమలు చేస్తాం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

జగిత్యాల, ఫిబ్రవరి 18 : ఆరు గ్యారెంటీల అమలు కోసం కట్టుబడి ఉన్నామని ప్రభు త్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ థియేటర్‌లో ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అధ్యక్షత నిర్వహించిన మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనంలో విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ము న్నూరు కాపు నాయకులు పలువురు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా, కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. త్వరలో మరో రెండు గ్యారెంటీలైన 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే సిలిండర్ అమలు చేయబోతున్నామని తెలిపారు. కుల గణన చేయడం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాసేవ చేసేందుకు పదవి అవసరం లేదని సంకల్పం ఉండాలని అన్నారు. మున్నూరు కాపు కల్యాణ మండపం, సంఘ భవనం పూర్తిచేసే బాధ్యత తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు మాజీ గిరి నాగభూషణం, తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, రాచకొండ శ్రీరాములు, హరి అశోక్‌కుమార్, చిట్ల అంజన్న, పుప్పాల అశోక్, తాడెపు రాధ, తాంద్ర సురేందర్, పుప్పాల గంగాధర్, చిట్ల రవీందర్, ఆకుల నాగరాజు, ఒడ్నాల రాజశేఖర్, తాడెపు రమణ, కృష్ణానంద రెడ్డి, మున్నూరు కాపు నాయకులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 30 గొర్రెలు మృతి

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 18 : జగిత్యాల అర్బన్ మండలంలోని మోతె గ్రామానికి చెందిన అత్తెన మల్లేశం రైతుకు చెందిన గొర్రెల మందపై శనివారం అర్ధరాత్రి ఊర కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో 30 గొర్రెలకు పైగా చనిపోగా మరికొన్ని గాయపడ్డాయి. సుమారు రూ,3 లక్షల వరకు నష్టం వాటిల్లిందని మల్లేశం ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వ పరంగా తనకు సహాయం అందించాలని అధికారులను కోరాడు.

పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడిగా గంగాధర్

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 18 : మండలంలోని జాబితాపూర్ గ్రామ పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడిగా జోగా గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం గ్రామ పద్మశాలీ సేవా సంఘం కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో నూతన అధ్యక్షుడిగా జోగా గంగాధర్, ఉపాధ్యక్షులుగా అనుమల్ల నగేశ్, కోశాధికారిగా చిన్న గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా అంకం రోషన్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు భూమి పూజ

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 18 : మండలంలోని మాదాపూర్‌లో సీసీరోడ్డు నిర్మాణానికి ఆదివారం ఎంపీటీసీలు చేపూరి కృష్ణారెడ్డి స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. రూ.7.50 లక్షల విలువైన సీసీరోడ్డు, మురుగు కాలువ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, సహకార సంఘం అధ్యక్షుడు గడ్డం ఆదిరెడ్డి, ఉపాధ్యక్షుడు పడాల లచ్చన్న, నాయకులు గడ్డం మల్లారెడ్డి, దారిశెట్టి గణేశ్, లింబాద్రి, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సారంగాపూర్, ఫిబ్రవరి18 : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి, పెండింగ్ వేతనాలు చెల్లించాలని తెలంగాణ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి పులి మల్లేశం ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం సారంగాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన పంచాయతీ కార్మికుల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో మంత్రి సీతక్కను సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కలిసి సమస్యలు వివరించగా హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలు, వేతనాలపై సమావేశంలో సమీక్షించారు. ఆయా గ్రామ పంచాయతీల్లో వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని పంచాయతీ కార్యదర్శులు చొరవ తీసుకుని త్వరితగతిన వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ముత్యంపేట పోచమ్మ ఆలయంలో చోరీ

మల్యాల, ఫిబ్రవరి 18 : ముత్యంపేట గ్రామంలోని పోచమ్మ ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి హుండీలు పగుల కొట్టి నగదును చోరీ చేసినట్లు గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. హుండీలోని నగదుతోపాటు ఆలయ ఆవరణలోని వస్తువులను దొంగిలించగా, వాటి విలువ సుమారు రూ.20 వేలు ఉంటుందని మల్యాల పోలీసులకు సమాచారం ఇచ్చారు. మల్యాల ఎస్ఐ అబ్దుల్ రహీం సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మేడిపల్లిలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మేడిపల్లి, ఫిబ్రవరి 18 : మేడిపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన 84 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. అనంతరం ఎంజీఎన్‌ఆర్ ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో నిర్మించే సీసీరోడ్డు నిర్మాణ పనులకు విప్ ఆది శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేశ్‌రెడ్డి, నరేశ్‌రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెలు అందజేత

పుస్తెమట్టెలను అందిస్తున్న కరీంనగర్ డెయిరీ చైర్మన్ చలిమెడ రాజేశ్వర్‌రావు

రాయికల్, ఫిబ్రవరి 18 : కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో రామాజీపేట గ్రామానికి చెందిన పాడి రైతు బేతి ఆనందరెడ్డి భాగ్య కూతురు వివాహానికి కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో ఆదివారం మెట్టెలు, మంగళ సూత్రాన్ని కరీంనగర్ డెయిరీ చైర్మన్ చలిమెడ రాజేశ్వర్ రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబల్ల రాజారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మీపతి, బీసీయూ ఇన్‌చార్జి రాధాకృష్ణ, సూపర్‌వైజర్ బీ రాజేశ్, కార్యదర్శి బీ సుధాకర్, రాంరెడ్డి, లక్ష్మిరెడ్డి, మల్లారెడ్డి, స్వామిరెడ్డి పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 18 : మండలంలోని మోహన్‌రావుపేట గ్రామంలోని ఆర్ఎంపీ వైద్యులు మాడిశెట్టి ప్రభాకర్ నిరుపేద యువతికి పుస్తె, మట్టెలను ఆదివారం అందజేశారు. పైడిమడుగులోని మంగూరి పెద్దులు-రాధ కూతురు లావణ్య వివాహం సందర్భంగా పుస్తె, మట్టెలు, పట్టుచీరలను అందజేశారు. ఇప్పటివరకు 69 మందికి పుస్తె,మట్టెలు అందజేసినట్లు ఆర్ఎంపీ తెలిపారు.

స్టడీ సర్కిల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఈవో, నాయకులు

కోరుట్ల, ఫిబ్రవరి 18: విద్యార్థులు, నిరుద్యోగ యువత స్టడీ సర్కిల్‌ను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి గంగుల నరేశం అన్నారు. ఆదివారం పట్టణంలోని సీ ప్రభాకర్ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన స్టడీ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రారంభోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న నిరుద్యోగ యువత గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఇక్కడ నాయకులు రుద్ర శ్రీనివాస్, గ్రంథాలయ కమిటీ గౌరవాధ్యక్షుడు విశ్వనాథం, అధ్యక్షుడు భూమయ్య, నరేందర్, రామకృష్ణ, భూమేశ్వర్, రాములు, ముక్రం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ

మెట్‌పల్లి ప్రభుత్వ దవాఖానలో రోగుల బంధువులకు అల్పాహారాన్ని అందజేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

మెట్‌పల్లి, ఫిబ్రవరి 18 : మెట్‌పల్లిలోని ప్రభుత్వ సామాజిక దవాఖానలో రోగులకు సిబ్బందికి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు దొంతుల ఆంజనేయులు ఆదివారం ఆల్పాహారం అందజేశారు. లయన్స్ పీడీజీ ఎస్వీ తపాడియా జన్మదినోత్సవం, మెట్‌పల్లి లయన్స్ అధ్యక్షుడి వివాహ వార్షికోత్సవం సందర్భంగా అల్పాహారం అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఇల్లెందుల శ్రీధర్, వడ్డెపల్లి శ్రీనివాస్, కోటగిరి తిరుమల చారి, నర్సింగరావు ఉన్నారు.

ఆలయ ఉత్సవ కమిటీ ఏర్పాటు

కొడిమ్యాల, ఫిబ్రవరి 18 : నల్లగొండ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి జాతర ఉత్సవాలు ఈనెల 20 నుంచి 25 వరకు జరగాల్సి ఉండగా ప్రభుత్వం ఉత్సవ కమిటీని ప్రకటించినట్లు ఈవో అనూష తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులుగా చిలువేరి నారాయణగౌడ్. మ్యాకల మల్లేశం, మొగిలి నర్సయ్య, కడారి మల్లేశం, దుబ్బాసి బుచ్చన్న, పురమల్ల మనోహర్, ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మరవేని తిరుపతి, వెన్నెల రమణారెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, కొత్తపల్లి దిలీప్‌కుమార్, బీమ్‌రెడ్డి మహేశ్వర్‌రెడ్డి, దొంగ అనందరెడ్డిని ప్రకటించినట్లు ఈవో తెలిపారు.

నియామకం

కథలాపూర్, ఫిబ్రవరి 18 : కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన తాలుకా మల్లేశ్ పౌర మానవ హక్కుల సంస్థ జిల్లా సంయుక్త కార్యదర్శిగా నియమిస్తూ ఆదివారం ఆ సంస్థ రాష్ట్ర కార్యదర్శి భూక్యా చరణ్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వాలు ఖర్చు చేసిన ప్రతి పైసా తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలని అందుకు ప్రజలు సహకరించాలని తాలుకా మల్లేశ్ కోరారు.

క్యాంపు కార్యాలయంలోకి విప్

ధర్మపురి, ఫిబ్రవరి 18 : ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా పురోహితులు ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

అర్చకుల సంఘం చలో సెక్రటేరియట్

కథలాపూర్, పిబ్రవరి 18 : ధూపదీప నైవేద్య అర్చకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 20న అర్చకుల సంఘం ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి మాధవచారి ఆదివారం తెలిపారు. ధూప దీప నైవేద్యం పథకం కింద నెలకు రూ.10 వేలు ఇస్తున్నప్పటికీ వాటితో కుటుంబపోషణ కష్టమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు.

గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 18 : జగిత్యాల జిల్లా గౌడ సంఘం క్యాలెండర్‌ను జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణగౌడ్, గౌడ సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, గోపా అధ్యక్షుడు రవీందర్, కార్యదర్శి రాజయ్య, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మెప్మా శ్రీనివాస్, మల్లేశం, గౌడ సంఘం మండలాధ్యక్షుడు, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా భీమన్న జాతర

మల్లాపూర్, ఫిబ్రవరి 18: మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం ఆధ్వర్యంలో భీమన్న జాతర ఉత్సవాలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఇక్కడ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకుడు కొమ్ము రవికుమార్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సంజీవ్, గ్రామధ్యక్షుడు రాకేశ్ పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై కళాజాతా

రాయికల్, ఫిబ్రవరి 18 : తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు ఎయిడ్స్‌పై కళాజాతా ద్వారా జనజాగృతి కళాకారులు ఆదివారం అవగాహన కల్పించారు. రాయికల్ గాంధీ చౌక్ వద్ద కళాకారులు అట, పాటలతో ప్రజల్ని చైతన్యపరిచారు. ఇక్కడ కళాకారులు గడ్డం రమేశ్, గంగాధర్ నాయక్, కునమల్ల సుమన్, డప్పు స్వామి, రూప ఉన్నారు.

ఉద్యోగుల వేతనాలు ఒకటో తేదీన చెల్లించాలి

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 18 : ఉపాధ్యాయ ఉద్యోగులందరి వేతనాలు ఒకటో తేదీన చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కే జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో యూటీఎఫ్ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, పదోన్నతులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు వెంటనే నూతన పెన్షన్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తిరుకోవెల శ్యామ్‌సుందర్, ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్, ఉపాధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, కోశాధికారి మానుపాటి బన్న, కార్యదర్శి ఆగమయ్య, పీవీ ప్రసాద్, శ్రీధర్, ఖలీద్ పాషా, ఓట్ కన్వీనర్ అనిల్‌కుమార్, రాకేశ్, జ్యోతి, సత్యనారాయణ పాల్గొన్నారు.

కులగణన బీసీలకు వరం

మారుతీనగర్, ఫిబ్రవరి 18 : కుల గణన బీసీలకు వరంలాంటిదని బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జెట్టి నరేంద్ర పేర్కొన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కులగణనపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో బీసీలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 22 శాతం నుంచి 42శాతం రిజర్వేషన్ పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక్కడ ప్రదీప్, ఈశ్వర్, శ్రీవర్ధన్, తేజ తదితరులున్నారు.